విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

మద్యం దుకాణానికి వ్యతిరేకంగా ధర్నా

సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర - విశాఖ: అల్లిపురం నేరెళ్ల కోనేరు రోడ్డులో జనావాసాలు, గుడి, బడిలకు దగ్గరగా మద్యం దుకాణం పెట్టకూడదని ప్రజలు శనివారం ఆందోళన నిర్వహించారు. ఇప్పటికే ఈ ఏరియాలో రెండు దుకాణాలు ఉన్నాయని ఇప్పుడు మూడోది పెట్టి ఈ ప్రాంతం ప్రజలను ఇబ్బంది పెట్టడం సరికాదని స్థానిక శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ వచ్చి రద్దు చేస్తామని ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా వద్దకు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, టీడీపీ దక్షిణ నియోజకవర్గ బాధ్యులు గండి బాబ్జి, వైసీపీ నాయకుడు రామిరెడ్డి, జనసేన నాయకులు స్థానిక ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపారు. వెంటనే మద్యం దుకాణాన్ని రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె రెహమాన్, జిఎస్‌జె అచ్యుతరావు, కె.సత్యాంజనేయ, ఎం.మన్మధరావు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎండి బేగం, బి.పుష్పలత, ఎ.దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.

రేవిడి నూతన సచివాలయం ప్రారంభం

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం రేవిడి పంచాయతీ పంచాయతీలో సుమారు 25 లక్షల వ్యయంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఉపయోగించిన నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సచివాలయం ద్వారా రేవిడి, వెంకటాపురం పంచాయతీ పరిధిలో సేవలు అందనున్నట్లు ఆయన తెలియజేశారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రేవిడి పంచా యతీలో ఇప్పటివరకు చేసిన సంక్షేమ అభివృద్ధి వివరాల పట్టికను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ సూర ప్పడు, స్థానిక నాయకులు కోన రమణ, శంకరు, పైడినాయుడు, అప్పారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర - చింతపల్లి: మూగ జీవాలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. చింత పల్లి పశు వైద్యశాలలో శిక్షణ పొందిన 18 మంది విద్యార్థులకు ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా వైసీపీ ప్రభుత్వం మూగ జీవాలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించాలని సత్సంకల్పంతో మూగజీవాల ఆరోగ్య విషయంలో వాటి సౌకర్యార్థం అంబులెన్స్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం శిక్షణ తీసుకున్న ప్రతీ విద్యార్థి చిత్తశుద్ధితో మూగ జీవాలకు విశేష సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, చింతపల్లి, జి కే.వీది, కొయ్యూరు మండలాలకు చెందిన పశు వైద్యులు చల్లంగి షాలిని, దేశగిరి దమయంతి, దుర్గా ప్రసాద్, రాజశేఖర్, రాజేష్ కుమార్, ప్రసన్న కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పలుచోట్ల ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

విశాలాంధ్ర - భీమిలి: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని అనిల్ నీరుకొండ దంత వైద్య కళాశాల ప్రజా దంత వైద్య విభాగం, జాతీయ సేవా పథకం పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా ఎయిడ్స్‌కి ప్రపంచ అవగాహనా చిహ్నం అయిన రెడ్ రిబ్బన్లుతో అవగాహన కల్పించారు. భీమిలి పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి. రమేష్, ఇతర సిబ్బందికి ఈ రిబ్బన్లు పెట్టడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.ఎల్.వంశీ కృష్ణ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.అనిల్, జాతీయ సేవా పథకం అధికారి డా.శివకుమార్, డా. అవినాష్ పాల్గొన్నారు.

సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం డాక్టర్ ఎన్.వి.వి.రామ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. 2025 నాటికి ప్రపంచవ్యా ప్తంగా కొత్త హెచ్.ఐ.వి ఇన్ఫెక్షన్లు, ఎయిడ్స్ సంబంధిత మరణాలు 100,000 జనాభాకు 4.4 నుండి 3.9కి తగ్గుతాయని అంచనాలు అంచనా వేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జూడాలు, సిబ్బంది పాల్గొన్నారు.

డుంబ్రిగూడ: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరి ంచుకొని మండలంలోని ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైద్యా ధికారి రాంబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మూడు రోడ్ల జంక్షన్ మీదుగా కార్యాలయం వరకు ర్యాలీగా ఎయిడ్స్ నిర్మూలనపై పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ హెల్త్ అసిస్టెంట్లు సంజీవరావు, ప్రభాకర్, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వి.మాడుగుల: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, జంతు శాస్త్ర విభాగం, ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఐసిటిసి) సంయు క్తంగా ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని ఘన ంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సివిఎస్ ఎస్.శాస్త్రి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి నివారణ ఒక్కటే మార్గమని తెలియజేశారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వి.మాడుగుల చీఫ్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డాక్టర్ బి.చంద్ర శేఖర్, ఐసిటిసి కౌన్సిలర్ వి.శ్రీనివాసరావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.జయలక్ష్మి, జువాలజీ లెక్చరర్ డాక్టర్ షర్మిలశ్రీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.రామ్‌కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బయో ఇన్ఫర్మేటిక్స్‌పై గీతం వర్క్‌షాప్

విశాలాంధ్ర - మధురవాడ: నగరంలోని ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు బయోకెమిస్ట్రీ, బయో ఇన్ఫర్మేటిక్స్ ప్రయోజనాలపై గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీ, బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగం ఆధ్వర్యంలో శు క్రవారం ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ప్రసిద్ధ శాస్త్రవేత్త స్వర్గీయ డాక్టర్ జె.సి.బోస్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ వర్క్‌షాప్‌ను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎన్.కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పెటివా లిమిటెడ్ సంస్థ ప్రొడక్ట్ మేనేజర్ సౌమెన్ డే, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, ప్రొఫెసర్ కె.విజయా రేచల్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ పి.వాసుదేవరాజు, ప్రొఫెసర్ మళ్ళరామా రావు, ప్రొఫెసర్ చల్లా సురేఖ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి దింపు కార్మికులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో గుర్రాజుపేట గ్రామంలో శ్రీ సత్య దుర్గ కొబ్బరి దింపు కార్మికుల సంక్షేమ సంఘం ద్వారా ముగ్గురు కార్మికులకు ఆర్థిక సాయాన్ని అందించారు. కోనసీమలో కొబ్బరి దింపు పనికి వెళ్లి కాలుకు గాయమైన మునసా శంకరయ్యకు పదివేల రూపాయలు, బాణాసంచా కాలుస్తూ గాయమైన గుత్తుర్తి నానికి పదివేల రూపాయలు, గుండె స్టంట్ వేయించుకున్న అండిబోయిన సత్తిబాబుకి పదివేల రూపా యలు అందించినట్లు సంఘం అధ్యక్షుడు మునసా సత్తిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గండిబోయిన నూకరాజు, డైరెక్టర్లు అంది బోయిన వెంకన్న, పైడిరాజు, నాగరాజు, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్ననే మళ్లీ గెలిపిద్దాం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం వైయస్ జగన్ మళ్లీ సీఎం కావాలని ప్రజలందరూ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. శుక్రవారం మండలంలో ఖాజీపాలెం సచివా లయ పరిధిలో ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ జెండా ఎగురవేసి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ యు.సుకుమార వర్మ, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, కో జెడ్పీటీసీ నర్మాల కుమార్, మండల నాయకులు దేశంశెట్టి శంకరరావు, అచ్యుతాపురం సర్పంచ్ కూండ్రపు విమలనాయుడు, మండల సచివాలయ కన్వీనర్ రాజాన విజయ్, పిన్నంరాజు వాసు, గ్రామ సర్పంచ్ వీలా నర్సింగరావు, జగ్గన్నపేట సర్పంచ్ దొడ్డి లక్ష్మి కృష్ణ, ఎంపీటీసీ లాలం శ్రీను పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61, 62వ వార్డులో మండల పార్టీ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, జేసీఎస్ కన్వీనర్ బోగవెల్లి నాగభూషణం, 61వ వార్డ్ కార్పొరేటర్ కొణతాల సుధా, 62వ వార్డ్ కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు, వార్డు అధ్యక్షులు జీవీఎస్ఎన్ రాజు, బీసెట్టి గణేష్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ కాలనీ -02 (21086341) సచివాలయం పరిధిలో శుక్రవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలి నిర్వహించారు. ఆదారి ఆనంద్ కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మండల పార్టీ ప్రెసిడెంట్లు, జెసిఎస్ క్లస్టర్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

సాగర్‌నగర్: జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో గల రుషికొండ స్వర్ణ భారతి నగర్‌లో 81వ సచివాలయం దగ్గర వార్డు అధ్యక్షులు గుడ్ల పోలిరెడ్డి ఆధ్వర్యంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, వైసీపీ సీనియర్ నాయకులు చెన్నా దాసు, ఉప్పులూరి గోపి, నొడగల రాంబాబు, గద్దిపల్లి దానయ్య, గుంట బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నామవరం వద్ద స్టాప్ బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర - పాయకరావుపేట: జాతీయ రహదారిపై మండలంలోని నామవరం గ్రామం వద్ద రోడ్డుకు ఇరుపక్కల స్టాప్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు సీఐ పి.అప్పలరాజు తెలిపారు. నామవరం వద్ద ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ ఆదేశాల మేరకు స్టాప్ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. దీనివల్ల వేగంగా వస్తున్న వాహనాలు జంక్షన్ వద్దకు చేరుకోగానే వాహనాల వేగాన్ని తగ్గించినట్ల వుతుందని తెలిపారు. ట్రాఫిక్‌పై స్థానిక శ్రీప్రకాష్‌లో చదువుతున్న విద్యార్థులు సిఐ అప్పలరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పేదలకు వైద్యం అందకుండా చెయ్యడమే ఉత్తరాంధ్ర అభివృద్ధా?

విమ్స్‌లో వైద్య సదుపాయాలు మెరుగుపర్చాలి
సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ: సుమారు వంద ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ (విమ్స్)ను ఇప్పటివరకూ పట్టించుకోని ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధి సమీక్ష పేరుతో విమ్స్‌లో అధికారుల క్యాంపు కార్యాలయాలు, విడిది ఏర్పాటు చెయ్యాలన్న నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని సీపీఐ విశాఖ జిల్లా సమితి డిమాండ్ చేసింది. విమ్స్ ప్రధాన ద్వారం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ విశాఖలో ఉన్న కేజీహెచ్‌కి దీటుగా సుమారు వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న విమ్స్‌ని అభివృద్ధి చెయ్యాలన్న ప్రజల విజ్ఞప్తిని కాలరాసి ఇంతవరకూ ఏమాత్రం నిధులు మంజూరు చెయ్యకుండా కాలయాపన చేసారని విమర్శించారు. ఇప్పుడు అనాలోచిత నిర్ణయం వల్ల ఉత్తరాంధ్ర ప్రజలకు వైద్యం దూరమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే పీఎం పాలెం క్రికెట్ స్టేడియం ఎదురుగా మధురవాడ సర్వే నెంబరు 361లో ప్రభుత్వ భూమిలో జీవీఎంసీ అధికారులు భూకబ్జాదారుడితో కాసులకు కక్కుర్తి పడి నిర్మించిన బహుళ అంతస్తుల భవనం స్వాధీనం చేసుకుని, ప్రభుత్వం అవసరాలకు ఉపయోగించాలని సూచించారు. విమ్స్‌ని నిర్వీర్యం చెయ్యడం సరి కాదని, వెంటనే ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జిఎస్‌జె అచ్యుతరావు, ఎస్కె రెహమాన్, కె.సత్యాంజనేయ, ఎం.మన్మధరావు, ఆర్.శ్రీనివాసరావు, సిఎన్ క్షేత్రపాల్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం.డి.బేగం, ఎ.దేముడమ్మ, బి.పుష్పలత, ఎన్.నాగభూషణం, పైల ఈశ్వర రావు, కె.లక్ష్మణరావు, వై.రాంబాబు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసిన వైసీపీ: కోన

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: భవన నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్మికుల సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిన జగన్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో కార్మికులు తగిన గుణపాఠం చెప్పాలని ఏపీ బిల్డింగ్ అండ్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల ంలోని మూల పేట గ్రామంలో జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 50 లక్షల మంది కార్మికుల కడుపులు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం 1996 దేశవ్యాప్తంగా అమలవుతున్నా రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి బోర్డును తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని తెలిపారు. 2018 నుంచి ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న సుమారు 53 వేల క్లెయిమ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దారి మళ్లించిన రూ.1,200 కోట్ల సంక్షేమ బోర్డు నిధులను వెంటనే బోర్డుకు జమ చేయాలన్నారు. సమావేశంలో గ్రామ సంఘం అధ్యక్షులు చిన్ని చిన్న, నాయకులు ఉప్పిలి సత్తిబాబు, మారేడు పూడి సత్యనారాయణ, సి.హెచ్. అప్పల రాజు, చలంశెట్టి రమణ, ఉప్పిలి ఆదినారాయణ, గుళివిందాల రామునాయడు పాల్గొన్నారు.

థీమ్ పార్కుల పనులు త్వరగా పూర్తి చేయండి

జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 2 పరిధిలో నూతనంగా చేపట్టిన థీమ్ పార్కుల పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రెండవ జోన్ మధురవాడ పరిధిలోని పోతిన మల్లయ్యపాలెం ఆఖరి బస్టాప్ వద్ద వున్న యోగా థీమ్ పార్కును పరిశీలించారు. తక్కువ ఖర్చు నిర్వహణతో కూడిన మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని, యోగా సనాలతో కూడిన బొమ్మలను ఏర్పాటు చేయాలని, పాదచారులకు ఇబ్బంది కలగకుండా పార్కు చుట్టూ ఉన్న రోడ్డుపై అడ్డంకులను తొలగించాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. పార్కులలో పనులను త్వరతగతిన పూర్తి చేసి డిసెంబర్ 15 తేదీ నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో పర్యవేక్షక ఇంజినీరు శాంసన్ రాజు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీరు శాంతిరాజ్, ఎ.సి.పి శాస్త్రి, ఎ.ఎం.ఓ.హెచ్ డా.ఎన్.కిషోర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు వంశీక్రిష్ణ, ఏఈ సురేష్, హార్టికల్చరిస్ట్ గానిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంతో డిప్యూటీ సీఎంకి అభినందనలు

విశాలాంధ్ర - కె.కోటపాడు: రూ.50 లక్షలతో సిమెంటు రహదారి డ్రైనేజీ కాలువల నిర్మాణం పూర్తి చేయడంతో స్థానిక రైతులు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలియ జేశారు. మండలం చౌడువాడ పంచాయతీ గవరపేట సంతోషిమాత ఆలయం నుండి శెరి ఛానెల్ రోడ్డుకు వెళ్లే మార్గం గతంలో నడక మార్గంగా ఉండేది. ఈ మార్గం గుండా సుమారు 300 మంది రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. ఆ గ్రామంలో పర్యటిం చిన ఉపముఖ్యమంత్రి ముత్యాల నాయుడు సాధ్యా సాధ్యాలను పరిశీలించి రైతుల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ చేయించారు. కాగా 600 మీటర్ల పొడవైన సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం మంత్రి చొరవతో వేగంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా తారువలోని క్యాంపు కార్యాలయంలో శుక్ర వారం రైతులు రాపేటి రామానాయుడు మంత్రితో మాట్లాడుతూ ఎట్టకేలకు తమకు కావలసిన మౌళిక వసతులు సదుపాయాల కల్పనకు కృషి చేసిన మంత్రికి తాము ఎంతగానో ఋణపడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీ రాజు, ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ అప్ప లరాజు, ఆకుల సాయిప్రసాద్ పాల్గొన్నారు.

అధిక శాతం నిధులు పాయకరావుపేటకే: ఎంపీ సత్యవతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఎంపీకి వస్తున్న నిధుల్లో అధిక శాతం పాయకరావుపేట నియోజక వర్గానికే కేటాయించినట్లు ఎంపి బివి సత్యవతి తెలిపారు. మండలంలోని కందిపూడి గ్రామంలో ఎంపి నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఎంపి బివి సత్యవతి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపి సత్యవతి మాట్లాడుతూ పాయకరావుపేట నియోజక వర్గంలో పేదలు ఎక్కువగా ఉన్నారని, ఎక్కువ శాతం అభివృద్ధి జరగాల్సి ఉందన్నారు. అందచేతనే ఎక్కువ శాతం నిధులు పాయకరావు పేటకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కోరిక మేరకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో అప్రోచ్ రోడ్డు, మినీ వాటర్ ట్యాంకు నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయిస్తు న్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ గ్రామంలో ఇళ్ల స్థలాల సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, వైసీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, ఎంపిటిసి కొంతం నరేష్ (దివాణం), కోడా కోటేశ్వరావు, దేవవరపు రాజేష్ ఖన్నా, గెడ్డమూరి శ్రీనివాసరావు, దేవవరపు వెంకటేశ్వరరావు, నీలాపు చిరంజీవిరెడ్డి, పల్లెల వెంకట్, యజ్జల సత్యనారాయణ, పందిరి ధర్మాజీ, తూము రాజబాబు, రామాల శ్రీను, వక్కుర్తి లోవకుమార్, జగతా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ట్రావెల్ బస్ ఢీకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - పరవాడ: ట్రావెల్ బస్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పరవాడ మండలం చింతల గొర్లివానిపాలెం వద్ద చోటు చేసుకుంది. పరవాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దిబ్బల గొర్లివానిపాలెం గ్రామానికి చెందిన చీపురుపల్లి రాము (23) దేశపాత్రుని పాలెంలో పని చూసుకొని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరిగి వస్తుండగా చింతల గొర్లివాని పాలెం వాటర్ ట్యాంక్ సమీపంలో ఎదురుగా వస్తున్న ఓ ట్రావెల్ బస్ (బ్రాండిక్స్ కంపెనీకి ఉద్యోగులను తీసుకువెళ్ళే బస్) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రాము అపస్మారక స్థితికి చేరు కున్నాడు. పరవాడ పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అందించిన అనంతరం కేజీహెచ్‌కు తరలించారు. అయితే అప్పటికే రాము మృతి చెందినట్లు వైద్యు లు ధ్రువీకరించారు. మృతునికి తల్లి దండ్రులు, సోదరి, సోదరుడు ఉన్నారు. ఈ ఘటనపై పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు అయ్యప్ప అంబలం పూజ

విశాలాంధ్ర - జి.మాడుగుల: స్థానిక శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో శనివారం అయ్యప్ప అంబలం పూజ నిర్వహిస్తు న్నట్లు వెంకట గంగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంచోడవరం మండలం చాకిపల్లి గ్రామానికి చెందిన జిక్కి గురుస్వామి శిష్య బృందం వెంకటరమణ గురు స్వామి గానామృతంతో శ్రీ మత్స్య రాస వెంకట గంగరాజు (బుజ్జి) ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

ఉక్కు నగరంలో బాలోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ఉక్కు నగరంలో గల అంబేద్కర్ కళాక్షేత్రం జ్యోతి బాల విహార్ ఆవరణలో బాలోత్సవం వేడుకలు ఎంఎస్ఎన్.మూర్తి ప్రారంభించారు. స్టీల్‌ప్లాంట్ జీఎంఎం.మధుసూదన్‌రావు మాట్లాడుతూ ఉక్కు నగరంలో ఇన్ని వేల మందితో పిల్లల పండగ ప్రారంభం కావడం చాలా గర్వకారణమన్నారు. గాజువాక ఎంఈఓ ఏం.సునీత మాట్లాడుతూ విద్యా ర్థులు పాఠశాలల్లో రాణించా లంటే తప్పనిసరిగా వారిలో విజ్ఞాన, వైజ్ఞానిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఉక్కునగరం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, విసిసి కన్వీనర్ కె.సుశీల, బి.పద్మావతి, జాయింట్ సెక్రెటరీ ఆఫ్ డిస్ట్రిక్ట్ మాస్టర్ అథర్స్, డి మధుసూదన్‌రావు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, ఈ.లోకేష్, కె.విమల, రేణుక ప్రసాద్, కె.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యాంటీ లార్వా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - ఆనందపురం: మండల పరిధిలో యాంటీ లార్వా చర్యలు చేపట్టాలని జోనల్ మలేరియా అధికారి డాక్టర్ శాంతిప్రభ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంవత్సరం నమోదైన మలేరియా, డెంగీ కేసుల వివరాలను వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. దోమ లార్వా ప్రబలకుండా ప్రజల్లో అవగాహన తీసుకురావాలని సూచించారు. అలాగే ఎల్‌వీ పాలెంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆనందపురం వైద్యాధికారి డాక్టర్ గంగు నాయుడు, సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాల్లో చేపడుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను కోరారు. శుక్రవారం విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున హాజరై మాట్లాడుతూ జిల్లాలో ఫారం - 6,7,8 పెండింగ్ విషయంలో ప్రత్యేక దృష్టిని సారించామన్నారు. 18-19 సం.ల ఓటర్ల నమోదుకు సంబం ధించి ఆయా కళాశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, విశాఖపట్నం, భీమిలి రెవిన్యూ డివిజనల్ అధికారులు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్లు, ఈఆర్వోలు పాల్గొన్నారు.

పింఛన్ సొమ్ముతో పరారైన పంచాయతీ కార్యదర్శి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలో గల టోకూరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న నక్క రవికుమార్ పింఛన్‌దారులకు ఇవ్వాల్సిన సొమ్ముతో పరారయ్యారు. ఎంపీడీవో అందించిన వివరాల ప్రకారం సుమారు 200 మందికి సంబంధించిన పింఛన్ సొమ్మును ఏడు లక్షలు గురువారం కాశీపట్నం బ్యాంకు నుంచి పంచాయతీ కార్యదర్శి విత్‌డ్రా చేశారు. శుక్రవారం దీనిని పంపిణీ చేయాల్సి ఉండగా సాయంత్రం వరకు ఆయన ఫోన్ పనిచేయకపోగా ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఇచ్చిన సమాచారం మేరకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా ఎంపీడీవో శ్రీహర్షిత్ తెలిపారు. ఇదే కాకుండా జనరల్ ఫండ్ నుంచి సుమారు రెండున్నర లక్షలు గతంలో విత్‌డ్రా చేసి వాడుకున్నట్లుగా పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీనిపై విచారణ చేయాలని ఉన్నతాధికారులను ఫిర్యాదు చేసినట్లు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

ఓటరు నమోదుపై ప్రచారం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: 75వ వార్డులో అర్హులైన యువతీ యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని కోరుతూ కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆదేశాలతో వార్డులో ఆటోలో ప్రచారం చేప ట్టారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్య క్షులు పులి వెంకట రమణారెడ్డి, పెద్దాడ సోము నాయుడు, శ్రీమునిరి శ్రీనివా సరావు, ములకలపల్లి పెంట య్య, అండిబోయిన రాము నాయుడు, సంబారు కనకరాజు, ముద్దుర్తి సాంబ శివరావు, దొమ్మేటి పెరుమాళ్, పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ నిల్వలు సీజ్

విశాలాంధ్ర - పరవాడ: పరవాడ మండలం ఈ.బోనంగి రెవెన్యూలో అక్రమ గ్రావెల్ నిల్వలను రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. దీనికి సంబంధించి వీఆర్వో సాయికిరణ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇక్కడ వుడా లే అవుట్ లో అక్రమంగా గ్రావెల్ నిల్వలు ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీంతో తహశీల్దార్ పి.కనకారావు ఆదేశాల మేరకు ఆ లేఅవుట్ ప్రాంతంలో పరిశీలించగా గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్ 210లో సుమారు 15 ట్రిప్పుల గ్రావెల్ నిల్వలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ గ్రావెల్ నిల్వలను సీజ్ చేశామన్నారు. ఎక్కడ నుంచి తీసుకొచ్చి ఎవరు ఇక్కడ నిల్వలు చేశారన్నది తెలియలేదన్నారు. తదుపరి చర్యలు నిమిత్తం మైన్స్ అధికారులకు సమాచారం ఇచ్చామని చెప్పారు. అలాగే గురువారం జరిపిన రెవెన్యూ అధికారుల దాడుల్లో దేశపాత్రునిపాలెంలో కూడా 15 ట్రిప్పుల అక్రమ గ్రావెల్ నిల్వలను గుర్తించినట్లు అధికారులు చెప్పారు.

సమాజాభివృద్ధిలో జర్నలిస్టులు కీలక పాత్ర

విశాలాంధ్ర - హుకుంపేట: సమాజాభివృద్ధిలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని డివిఆర్ఓ గోవింద్ రాజులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ రిపోర్టర్స్ అసోసియేషన్ అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం హుకుంపేట మండలం సన్యాసమ్మపాలెం గ్రామ సమీపంలో వనభో జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిఆర్ఓ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా విలేకరులు ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలకపాత్ర పోషించాలన్నారు. మంచి ప్రజాస్వామ్యానికి పత్రికల పాత్ర ఎంతో ఉందన్నారు. జర్నలిజం ఉన్నతమైన వృత్తి అని.. సమాజానికి మంచిని చేరవేసే సాధనంగా పత్రికలు వ్యవహరించాలన్నారు. ఏపీటీఆర్ఏ జిల్లా అధ్యక్షులు సూర్యారావు మాట్లాడుతూ జర్నలిస్టు లందరూ ఐక్యంగా ఉండాలన్నారు. ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఆర్ఓ రాములు, ఏపీ టి ఆర్ ఎ గౌరవాధ్యక్షులు రమణ, కార్యదర్శి గోవర్ధన్, కార్యవర్గ సభ్యులు, సునీల్, దేముడ్లు, రాజారావు పాల్గొన్నారు.

గంటా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు టిడిపి, జనసేన నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాళ్ల వరహాలబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, చిక్కాల శ్రీను, దేవవరపు వెంకట్రావు, దాసరి అప్పారావు, నారపురెడ్డి పద్మావతి, కొప్పుల రాజా, ఆచంట దొర, రమేష్, బిఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు, తుని, పాయకరావుపేట తాపీ పనివారుల సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేశారు. పట్టణంలోని మొక్కలు నాటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవవరపు ఆనంద్‌కుమార్, కలిగట్ల శ్రీను, గొల్లపల్లి నాగు, సుంకర సూరిబాబు, భజంత్రీల శివ, కడాల కోటి, గంటా థామస్, కోడూరు నూకరాజు, ముత్తు జగదీష్, గంపల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

లాడ్జిలో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని గణేష్ భవన్ హోటల్ లాడ్జి గదిలో వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సత్య నారాయణ తెలిపారు. ఎస్సై అందించిన వివరాల ప్రకారం కర్నూలు జిల్లా నంద్యాలకు చెందిన రమణ అనే వ్యక్తి తరుచూ లాడ్జిలో ఉండి చుట్టుపక్కల ఉన్న దేవాలయాలను సందర్శిస్తాడని, అదే విధంగా గురువారం రాత్రి వచ్చి లాడ్జిలో బస చేసినట్లు తెలిపారు. ఉదయం గదిలో నుండి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చి తలుపు తెరచి చూడగా లోపల కిటికీకి ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. రమణ మృతికి కారణాలు తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

కేంద్ర పథకాలపై ప్రచారం

విశాలాంధ్ర - ఆనందపురం: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆనందపురం మండలం పాలవలస, పందలపాక పంచాయతీలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గరిబ్ కల్యాణ్ అన్న యోజన, పిఎం అవాస్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన, అయుష్మాన్ భారత్, విశ్వకర్మ యోజన, జల్ జీవన్ మిషన్, కిసాన్ క్రెడిట్ కార్డులు, పీ.ఎం కిసాన్ సన్మన్ యోజన, జన్ ధన్ యోజన, పిఎం స్వనిధి తదితరాలపై వివరించారు. గ్రామ సచివాలయం కార్యదర్శి ప్రతాప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, గ్రామ సర్పంచ్ నాగోతు అచ్చియ్యమ్మ, బిజెపి సీనియర్ నాయకులు ఉప్పాడ అప్పారావు, కోరాడ శంకరరావు, అసెంబ్లీ కన్వీనర్ కె.రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల రాము నాయుడు, బండారు అనిల్ కుమార్, యోలూరు ధర్మవతి, దుక్క వెంకటరావు, పి.చిన్న రావు, అనీల్ రాజు, హెల్త్ అసిస్టెంట్ జి.రమణ రమేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పద్మావతికి
గీతం పిహెచ్‌డి అవార్డు

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగంలో జరిపిన పరిశోధనకు గాను బి.పద్మావతికి గీతం పిహెచ్‌డి అవార్డు లభించింది. రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్ పర్యవేక్షణలో పద్మావతి ఎంపిక చేసిన నానో క్రిమి సంహరకాలపై పరిశోధనలు జరిపారు. వ్యవసాయ రంగానికి ఈ పరిశోధనా ఫలితాలు ఎంతో దోహద పడగలవని డాక్టర్ పద్మావతి వెల్లడించారు.

నైట్ సర్వీసులు రద్దు



విశాలాంధ్ర - సీలేరు: విశాఖపట్నం, భద్రాచలం నుండి సీలేరు మీదుగా నడిచే నైట్ సర్వీసులు, నైట్ హాల్ట్ సర్వీసులను రద్దు చేసినట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు. ఈ నెల 2 నుంచి 8వ తేదీ వరకు జరిగే మావోయిస్టు పిఎల్‌జిఎ వారోత్సవాల నేపథ్యంలో ఈ బస్సు సర్వీసులను రద్దు చేశామన్నారు. తిరిగి 9వ తేదీ నుంచి సర్వీసులను పునరుద్ధరిస్తామని, ప్రయాణికులు గమనించాలని కోరారు.

జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం దారకొండ పంచాయతీ పెంటలగెడ్డ గ్రామంలో శుక్రవారం జలజీవన్ మిషన్ పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నడిగొట్ల రాజు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి కుళాయిల నిర్మాణం, మంచినీటి సరఫరా చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.7.5లక్షలు మంజూరు చేయడంతో ఈ పనులను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాడి రామన్న, గ్రామస్థులు కిల్లో దనుర్జాయ్, పాంగి సన్యాసిరావు పాల్గన్నారు.

లయన్స్ ఆసుపత్రికి ఫోటో థెరపీ యూనిట్ విరాళం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: లయన్స్ క్లబ్ విశాఖపట్నం నార్త్ ఈస్ట్ ఆధ్వర్యంలో లయన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమా మహేశ్వరరావుకు రూ.36,000 విలువ చేసే ఫొటో థెరపీ యూనిట్ అందజేసారు. ఈ యూనిట్ చిన్నపిల్లలు, పచ్చ కామెర్లు వ్యాధుల విషయంలో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. లయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ క్లబ్ పూర్వపు అధ్యక్షులు చెరుకు శ్రీరామమూర్తి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమములో గ్రంధి వీర భద్ర రావు, అధ్యక్షులు చెన్న కాశీ విశ్వనాథ్, చెన్న కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర - జీకేవీధి: శుక్రవారం ఆడుదాం ఆంధ్రా స్పోర్ట్స్ కిట్లను జీకేవీధి ఎంపిపి బోయిన కుమారి చేతుల మీదుగా ఆయా పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఉమామహే శ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయన్నారు. దీనిలో భాగంగా క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ కిట్లను కార్యదర్శులకు అందజేసినట్లు తెలిపారు. ఈ పోటీలకు 15 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు అర్హులన్నారు. ఈ పోటీల్లో పాల్గనదలచిన వారు సచివాలయ సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిడిఒ కె.బాలకృష్ణ పాల్గొన్నారు.

వలస నివారణకు చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - జీకేవీధి: వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన పంటలు నష్టపోయిన కారణంగా వలసలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ వలసలు నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ఆర్ జి ఎస్ పథకం ద్వారా ప్రతి గ్రామాల్లో ఉపాధి హామీ పనులు అమలు చేయాలని రబీ సీజన్లో వ్యవసాయం చేసే ప్రతి రైతును ప్రోత్సహించాలన్నారు. అలాగే వర్షాభావ పరిస్థితులతో పంట నష్టపోయిన వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మామిడి బాలయ్య, పాంగి రాజారావు, లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు: రానున్న రెండు మూడు రోజులలో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట చేతికొచ్చి కల్లాలలో ఉన్న వరి పనలు సురక్షిత ప్రదేశాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వాయుగుండంగా, తీవ్ర వాయుగుండంగా మారి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ రైతులను అప్రమత్తం చేసారు. అదేవిధంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. గిరిజనులు గెడ్డలు వాగులు దాటి ప్రయాణించ వలసిన సందర్భంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికార యంత్రాంగం స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని, వారి నోటీసుకు వచ్చిన సంఘటనలపై వెంటనే స్పందించి సేవలు అందించాలని ఆదేశించారు.

గ్రీన్ మొబిలిటీపై ఎస్ఎఐసిమోటార్ జెఎస్‌డబ్ల్యు గ్రూప్ జాయింట్ వెంచర్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఎస్ఎఐసి మోటార్, దాదాపు 110 బిలియన్ల డాలర్ల వార్షిక ఆదాయం 100 కంటే ఎక్కువ దేశాలలో ఉనికిని కలిగి ఉన్న గ్లోబల్ ఫార్చ్యూన్ 500 కంపెనీ విభిన్న వ్యాపారాలలో 23 బిలియన్ల డాలర్ల ఆదాయాలతో భారత దేశపు ప్రముఖ ప్రపంచ వ్యాపార సమ్మేళనాల్లో ఒకటైన జెఎస్ డబ్ల్యూ గ్రూప్ వ్యూహాత్మక జాయింట్ వెంచర్లోకి ప్రవేశించాయి. భారతదేశంలో ఎంజి మోటార్ యొక్క ట్రాన్స్ఫర్మేషన్ వృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంలో భాగంగా లండన్లోని ఎంజి కార్యాలయంలో వాంగ్ జియావోకియు, ప్రెసిడెంట్, ఎస్ఎఐసి ఒప్పందంపై సంతకం చేశారు.

ఆదివాసి పండగలను సెలవు దినాలుగా ప్రకటించాలి

విశాలాంధ్ర - అడ్డతీగల: వచ్చే ఏడాది ఫిబ్రవరి 10, 11 తేదీలలో చింతూరులో జరిగే జాతీయ స్థాయి ఆదివాసి సాంస్కృతిక సమ్మేళనం 5వ రేలా పండూం, సెమినార్‌కు తరలి రావాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ పిలుపు నిచ్చారు. మండలంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీ విద్యార్థులు ఆదివాసి సాంప్రదాయ పండుగలు, ప్రకృతి వ్యవసాయంపై ఇప్పటి నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఆదివాసీ పండగలను గుర్తించి అధికారిక సెలవు దినాలుగా ప్రకటించాలన్నారు. ఆదివాసుల ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేం దుకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎస్టిలకే ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసిల సంస్కృతి, భాష, కట్టు, బొట్టు, ఆట, పాట, వేట, ఆహారపు అలవాట్లు, వేషధారణ, కళలు, సాహిత్యం, సాంప్రదాయ పండుగలు, ఆచార వ్యవహారాలు నేటి కంప్యూటర్ యుగంలో కూడా ఆచరిస్తున్నారన్నారు. ఫిబ్రవరిలో జరగబోయే సమ్మేళనంలో ఆదివాసీ హక్కులు, చట్టాలు, జీవోలు, భారత రాజ్యాంగం ఆదివాసీ సంస్కృతిపై సెమినార్ నిర్వహించటం జరుగుతోందన్నారు. ఆదివాసీలు తమ పేర్లు 96420 67386 లేదా 95739 46097 లను సంప్రదించి నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంపా నాగరాజు, బి.చిన్నారెడ్డి, నుంకం బాబురావు, సాదలు బాబురావు, అందాల లింగారెడ్డి, వైకుంఠం, పి.పావని, బురుడి బుద్రు, నైని లింగారెడ్డి, దమయంతి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట: రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మరలా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతోనే సాధ్యమవుతుందని జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ తెలిపారు. పాయకరావుపేట సచివాలయం -3 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. దళారీ వ్యవస్థ లేకుండా పథకాలు నేరుగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. సుమారు రూ.36కోట్లు సచివాలయం పరిధిలో ప్రజలకు లబ్ధి చేకూర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, శ్రీదేవి, పెంకే గోవిందు, జగతా శ్రీనివాస్, తుమ్మలపల్లి సతీష్, ముక్కుడుపల్లి దాసు తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: చింతూరులో అంతర్గత రోడ్లను ఎంపీపీ గ్రాంట్లు వెచ్చించి వారంలోగా పూర్తి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు చిచ్చడి మురళి పేర్కొన్నారు. చింతూరులో ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొని పై విషయాన్ని వెల్లడించారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కార్యక్రమంలో ప్రతి ఒక్క కుటుంబం లబ్ధి పొందిందని, ఈ విషయంలో కులాలకు మతాలకు, రాజకీయ పార్టీలకు తేడా లేకుండా ప్రతి ఒక్కరికి చేకూర్చిందని పేర్కొన్నారు. ఈనెల 25 లోగా ఇంకెవరన్నా మిగిలి ఉంటే వారికి కూడా లబ్ధి చేకూరుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల వైసీపీ కన్వీనర్ వై.రామ లింగారెడ్డి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్ (చిన్ని) పాల్గొన్నారు.

ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పాయక రావుపేట, మంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీప్రకాష్ ప్రిన్సిపాల్ కె.వీర్రాజు, సిఎల్‌డబ్ల్యు జి.సీహెచ్. నరసింహారావు, ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యస్.రాయవరం: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా చిన్న గుమ్ములూరు విద్యార్థులు వినూత్నంగా ప్రదర్శించారు. ఇంగ్లీష్ అక్షరాల్లోని ఎయిడ్స్ అనే పదం వచ్చే విధంగా వ్యాయామ ఉపా ధ్యాయుడు ప్రేమ కుమార్ విద్యార్థులను నమూనా చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు బి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: ఎయిడ్స్ నియంత్రణపై ప్రజల్లో మరింత అవగాహన కలిగి ఉండాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే.హిమబిందు పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా దారకొండ గ్రామపంచాయతీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎయిడ్స్‌కి నియంత్రణ ఒకటే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్ రాణి, ఎంఎల్ హెచ్‌పి లోవ కుమారి పాల్గొన్నారు.

ఆర్బీకేలో పంటకోత ప్రయోగం

విశాలాంధ్ర - భీమిలి: మండలంలో సాధారణ దిగుబడి తెలుసుకునే ప్రక్రియలో భాగంగా సింగనబంద రైతు భరోసా కేంద్రం పరిధిలో ఉన్న నారాయణరాజు పేట గ్రామంలో ఇన్సూరెన్స్ కంపెనీ కో అబ్జర్వర్, వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్, భీమిలి మండల వ్యవసాయ అధికారి బి.శివకోమలి సమక్షంలో సిబ్బంది హరీష్, రమేష్ పంట కోత ప్రయోగం నిర్వహించారు. రానున్న మూడు, నాలుగు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి పంట కోత పూర్తయిన రైతులందరూ కుప్పలుగా పెట్టి భద్రపరచుకోవాలన్నారు. భీమిలి డివిజన్ పరిధిలో ఉన్న భీమిలి, పద్మనాభం, ఆనందపురం రైతులందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

విద్యుత్ షాక్‌కు గురైన హెల్పర్

విశాలాంధ్ర - చింతపల్లి: విద్యుత్ మరమ్మత్తు పనులు నిర్వహించేందుకు విద్యుత్ స్తంభం ఎక్కిన యువకుడు విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాల పాలైన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని పెదబరడ పంచాయతీ దిగువపాకల గ్రామానికి చెందిన సురుగం వెంకటరమణ (34) విద్యుత్ శాఖలో హెల్పర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. విద్యుత్ కనెక్షన్ తప్పించకుండా స్తంభం ఎక్కి మరమ్మత్తు పనులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్తు వైర్లు అతనిపై పడడంతో విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. యువకుడ్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యురాలు రుక్మిణి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవల నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కొనసాగుతున్న బాబు షూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర - రాంబిల్లి: టీడీపీ మండలాధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు ఆధ్వర్యంలో మండలంలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న బాబు షూరిటీ.. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం వరుసగా రెండో రోజు కొత్తపేట గ్రామంలో శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్తూ సూపర్ సిక్స్ పథకాలు గురించి వివరించారు. టీడీపీ జనసేన ఉమ్మడి కార్యాచరణతో రానున్న ఎన్నికల్లో మనందరి ప్రభుత్వం ఏర్పడాలంటే ప్రజలంతా మద్దతివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చోడపల్లి సత్యనారాయణ, యూనిట్ ఇన్చార్జ్ ఆదిరెడ్డి, నారాయణరెడ్డి, ఐటీడీపీ సిహెచ్ మంగరాజు, ధర్మాల అప్పల రెడ్డి, ధర్మాల లక్ష్మీనారాయణ, పూడి బ్రహ్మాజీ, బి వెంకటరమణ, పప్పల బాబురావు, రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గోద్రెజ్ క్యాపిటల్ నిర్మాణ్ విస్తరణ ప్రణాళిక

విశాలాంధ్ర - విశాఖ సిటీ: గత దశాబ్దంలో భారతదేశంలో చిన్న వ్యాపారాల కోసం రుణ లభ్యత అంతరాలను (క్రెడిట్ గ్యాప్)ను తగ్గించడంలో గణనీయమైన పురోగతి సాధించబడింది. భారతీయ వ్యాపారంలో 125 సంవత్సరాలకు పైగా గొప్ప చరిత్ర కలిగిన గోద్రెజ్ గ్రూప్ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. గోద్రెజ్ బ్రాండ్‌పై భారతీయ వినియోగదారుల విశ్వాసంతో 'నేషన్-బిల్డింగ్' అనే సిద్ధాంతంతో ముందుకు వెళ్తున్న గోద్రెజ్ క్యాపిటల్, దాని భాగస్వామ్య నెట్‌వర్క్‌ను గణనీయంగా విస్తరించడం ద్వారా తన నిర్మాణ్ ప్లాట్‌ఫారమ్‌పై పెద్ద ఎత్తున అంచనాలు పెట్టుకుంది.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



విశాలాంధ్ర - హుకుంపేట: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగించు కోవాలని తహసీల్దార్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి రెవెన్యూ సిబ్బంది, కళాశాల విద్యార్థులు కలసి మండల కేంద్రం నాలుగు రోడ్లు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఓటు హక్కును ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ నెల 2, 3 తేదిల్లో నిర్వహించే ఓట్లు నమోదు కార్యక్రమంలో నూతన ఓట్లు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఓటరు తన ఓటు హక్కును కలిగి ఉన్నారో లేదు కూడా పరిశీలించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో విఆర్ఓ కొండబాబు, ఆర్ఐ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలను సమగ్రంగా అమలుపరచాలి

విశాలాంధ్ర - పెందుర్తి: మహిళా చట్టాలను ప్రభుత్వాలు సక్రమంగా అమలు పరచాలని ఐద్వా జిల్లా ప్రెసిడెంట్ పద్మ అన్నారు. సీఐటీయూ కార్యాలయంలో చట్టాలపై మహిళలకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించి మాట్లాడారు. మహిళా చట్టాలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం మహిళా చట్టాలను తూట్లు పొడుస్తుందని అసహనం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్‌ను అమలు చేస్తానని చెప్పి బిజెపి ప్రభుత్వం మహిళలను మోసం చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకురాలు బి.రమణి, ఐద్వా జోన్ కార్యదర్శి లక్ష్మి డి.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 1300 మంది ఎంపిక



విశాలాంధ్ర - మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కల్పన లక్ష్యంగా వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జాబ్ మేళాలో 1300 మందికి ప్లేస్‌మెంట్ దక్కిందని నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్ మేళా శనివారం కూడా కొనసాగుతుందన్నారు.

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

దొడ్డిదారిన కొండ గ్రావెల్ తరలింపు : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

విశాలాంధ్ర - భీమిలి : అధికారుల నిర్లక్ష్యమా రాజకీయ నాయకుల వత్తిల్లా..? ఎందుకు తవ్విన కొండ గ్రావెల్ తరలింపుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అధికారులను ప్రశ్నించారు. భీమిలి జోన్ 3వ వార్డు గొల్లలపాలెం ఏరియా కస్తూరిభా బాలికల పాఠశాలను ఆనుకొని సర్వే నెంబర్ 87 లో 2ఎకరాలు కొండను కళ్యాణమండపానికి, సర్వే నెంబర్ 73లో ఒక స్వామీజి ఆశ్రమం కోసం 15 ఎకరాలు కొండను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని గంటా నూకరాజు చెప్పారు. కొండను తవ్వగా వచ్చిన అతి విలువైన రెడ్ గ్రావెల్ ఎక్కడకు పోతుందో కనీసం అధికారులకు అయినా తెలుసా..? అని గంటా నూకరాజు ప్రశ్నించారు. ఇదంతా ప్రజాధనం కాదా.. ఇంత నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరించడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా అవసరం కోసం కళ్యాణ మండపం నిర్మించాడాన్ని నేను మన స్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కానీ ప్రజా ధనాన్ని వృథా చేసేవిధంగా అధికారుల నిర్లక్ష్యం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా పునరాలోచన చేసి ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ ఆస్తులపై జరుగుతున్న పనుల విషయంలో పర్యవేక్షణ చేయాలని గంటా నూకరాజు డిమాండ్ చేసారు.

భూ సర్వే మరింత వేగవంతం : తహశీల్దార్ రామారావు

విశాలాంధ్ర - ఆనందపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూసర్వే తాసిల్దార్ రామారావు ఆధ్వర్యంలో గొట్టిపల్లి పంచాయతీ సర్పంచ్ గంటా జగదీశ్వరావు సమక్షం లో చేపట్టడం జరిగింది కార్యక్రమం ను ఉద్దేశించి యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 100 సం. తర్వాత భూ యజమానులు భూ రక్షణకై జగనన్న చేపడుతున్న మహా యజ్ఞం ఈ భూముల సమగ్ర రీసర్వే కార్యక్రమం అని, ముఖ్యమంత్రి వైయస్సార్ ఆ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న శాశ్వత భూ హక్కు ,భూ రక్ష పథకం పేరుతో మీ భూమి - మా హామీ అనే కార్యక్రమం కి శ్రీకారం చుట్టడంకి గల ముఖ్య ఉద్దేశం ప్రస్తుత భూ రికార్డు లు భూస్థితికి ప్రతిబింబించెలా లేకపోవడం, ఏదైనా ఆస్తి కొనాలన్నా అమ్మాలన్నా పలు సందేహాలు తో రెవెన్యూ సర్వే రిజిస్ట్రేషన్ కార్యాలయాలు చుట్టూ తిరగడం తోపాటు అర్జీలు పెట్టుకుని వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది సర్వే క ద్వారా ప్రజలు ఎటువంటి అర్జీలు పెట్టక పోయినా సంపూర్ణమైన సర్వే నిర్వాహణ, యజమానవు హక్కు నిర్థారణ, రికార్డులుతో నమోదు ఆపడం జరుగుతుంది. సర్వేలో ప్రభుత్వం ఖచ్చితమైన కొలతలు ప్రజలు చూపించిన హద్దుల్లో ప్రజలు సమక్షంలోనే సర్వే చేయడం ఉచిత హద్దరాళ్ళు,శాశ్వత హక్కులు, రెవెన్యూ రికార్డులు యజ మానులకు ప్రభుత్వం కల్పిస్తుంది అని,సమగ్ర రీసర్వే కార్యక్రమం ఎంతో లాభం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండల రెవెన్యూ అధికారి రామారావు, డిప్యూటీ తహశీల్దారు (సర్వేయర్) శ్రీనివాసరావు, పంచాయతీ సర్వేయర్ నరేష్ కుమార్, విఆర్ఓ సుమిత్ర సర్పంచ్ గంటా జగదీశ్వరావు, భీమిలి నియోజకవర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్ పాల్గొన్నారు.

3న వెలమల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - చోడవరం : మండలంలోని అడ్డూరు ప్రెసిడెంట్ ఎస్టేట్స్ వద్ద ఈ నెల 3న వెలమల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు వెలమ సంక్షేమ అభివృద్ధి చైతన్య సంఘం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజకీయాలకు అతీతంగా జాతి ఉన్నతికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కావున చోడవరం నియోజక వర్గంలోని వెలమ సోదరులు ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

నేడు అల్లూరి యువజన సంఘం మహాసభ

విశాలాంధ్ర- అడ్డతీగల : జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం రంపచోడవరం డివిజన్ మహాసభ శనివారం ఉదయం 10 గంటలకు అడ్డతీగలలోని శ్రీ వినాయక తాపీ పనివారల సంక్షేమ సంఘం భవనంలో జరుగుతుందని సంఘం కార్యదర్శి రామన శ్రీనివాసరావు (స్టార్ శ్రీను), మహాసభ కన్వీనర్ సి.హెచ్. సుబ్బారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు సమక్షంలో రంపచోడవరం డివిజన్లో ఉన్న రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, వై రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల పరిధి మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు, పాల్గొనవచ్చునన్నారు. అయితే సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి రాజకీయాల ప్రస్తావన లేకుండా అల్లూరి చరిత్ర వ్యాప్తికి, ఆయన పోరాటం సాగించిన, నడయాడిన ప్రాంతాల అభివృద్ధికి, రంపచోడవరం డివిజన్ అభివృద్ధికి, అల్లూరి ఆశయాల మేరకు గిరిజనుల సంక్షేమానికి కృషిచేయాలన్నారు. సంఘంలో సభ్యులుగా చేరదలిచిన వారు మూడు సంవత్సరాల కాలపరిమితికి రూ. 100/- లు సభ్యత్వం, కార్యవర్గంలో ఎంపిక కాబడినవారు రూ. 200/- లు చెల్లించవలసి ఉంటుందన్నారు. వెంటనే సభ్యత్వ రుసుము చెల్లించి సంఘంలో సభ్యులుగా చేరాలని వారు కోరారు. వివరాలకు : రామన శ్రీనివాసరావు, 9441142914, సి.హెచ్. సుబ్బారావు,9441327531లను సంప్రదించాలని కోరారు.

శీతల వాతావరణ ప్రభావంతో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

లంబసింగి వైద్యాధికారి దినేష్

విశాలాంధ్ర - చింతపల్లి : శీతల వాతావరణ ప్రభావంతో ప్రబలుతున్న వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ అన్నారు. ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ పడాల్, హెల్త్ విజిటర్ లక్ష్మిలతో కలిసి గ్రామంలోని బాలికల ఆశ్రమ వసతి గృహంలో విద్యార్థినిలకు శుక్రవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో పలువురు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండడాన్ని ఆయన గుర్తించారు. వారిలో ఒకరు జ్వరంతోనూ, పదిమంది చర్మవ్యాధులతో, మరి కొంతమంది వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు అని గుర్తించి వారికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతల వాతావరణం కారణంగా చర్మవ్యాధులు, శ్వాస కోశ, ఉదర సంబంధ వ్యాధులతోపాటు జ్వరము, జలుబు, దగ్గు తదితర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వేడి పదార్థాలను మాత్రమే భుజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితో పాటు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర - చోడవరం (అనకాపల్లి జిల్లా) : అనకాపల్లి జిల్లా చోడవరం లో ఈ నెల 3వ తేదీన శ్రీ గణేష్ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు సేవా ట్రస్ట్ ఎక్జిక్యుటివ్ ట్రస్ట్ కన్వీనర్ కందర్ప కృష్ణమూర్తి (కిష్టప్ప), కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పుత్రేవు శ్యాం ప్రసాద్, వింజమూరి శంకర్ లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. చీడికాడ రోడ్డు లో గల కూరెళ్ల వారి మామిడి తోటలో ఆదివారం ప్రాతః కాలం నుండి ప్రాచీన సాంప్రదాయాలకు అనుగుణంగా ఉసిరి, మారేడు వనముల మధ్యలో అతి ఆహ్లాదకర వాతావరణంలో బ్రాహ్మణ వన సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. వీటికి తోడు లలితా సహస్ర నామ పారాయణం, అఖండ దీపారాధన, సాంస్కృతిక కార్యక్రమాలు, లక్కీ డీప్, మ్యూజికల్ చైర్ తదితర ఆట, పాటలు తో బాటు బ్రాహ్మణ పెద్దల ఆధ్యాత్మిక సందేశాలతో ఆద్యంతం వైభవం గా నిర్వహించు ఈ కార్యక్రమాన్ని బ్రాహ్మణ కుటుంబ సభ్యులు తమ బంధు మిత్ర సపరివారంగా విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మంథా గౌరీ శంకర్, కందర్ప రామేశం, ఉపాధ్యాయుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్.ఎస్.టి.లో 15వ తేదీ వరకు పక్షోత్సవాలు

విశాలాంధ్ర - గోపాలపట్నం : స్థానిక ఎన్.ఎస్.టి.ఎల్‌లో ప్రధాన మంత్రి మోదీ పిలుపు మేరకు స్వచ్ఛత పక్షోత్సవాలు ఘనంగ ప్రారంభం అయ్యాయి. డిసెంబర్ 1 నుండి 15వ తేదీ వరకు రక్షణ పరిశోధన, అభివృద్ధి కార్య క్రమాలు డి.ఆర్.డి. ఓ నిర్వహించ నున్నారని డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ తెలిపారు. అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ఎన్ దాస్ మరియు ఇతర శాస్త్రవేత్తలు, అధికారులు సిబ్బంది స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. సీనియర్ శాస్త్రవేత్తలు , అధికారులు ఉద్యోగు లందరితో స్వచ్ఛతా యొక్క ప్రాముఖ్యతను చర్చించి వారి సంబంధిత ప్రదేశాలలో పరిశుభ్రత కోసం స్థలాలను గుర్తించారు

అగ్ని ప్రమాద బాధితురాలకు రూ.10 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కే కోటపాడు : ఈ మండలం చౌడువాడకు చెందిన గొంప కాంతమ్మ కమ్మలు ఇల్లు ఇటీవ ల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం అయిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆమెను మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ దాడి ఎరుక నాయుడు, శరగడం భూలోక నాయుడు, శ్రీను, మద్దాల శివ, మొల్లి గోవింద, బండారు దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను పట్ల రైతులకు అవగాహన

విశాలాంధ్ర - చీడికాద : నేటి నుండి ఈనెల 5 వరకు తుఫాను హెచ్చరికలు ఉండటం వలన రైతులు అప్ర మత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ ఏవో కృష్ణ వేణి అన్నారు మండలంలోని చుక్కపల్లి అర్జునగిరి జి.కొత్తపల్లి తురువోలు గ్రామాలలో పర్యటించి ముందు జాగ్రత్త చర్యగా రైతులకు పలు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ తుఫాను తీవ్రత తగ్గేవరకు కోసిన వరి చేను సురక్షిత ప్రాంతాలలో కుప్పలుగా పెట్టుకోవాలన్నారు వర్షాలు తగ్గేవరకు వరి కోతలను రైతులు వాయిదా వేసుకోవలన్నారు అన్ని గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల వద్దవున్న వ్యవసాయ ఉద్యాన గ్రామ సహాయకులు తుఫాన్ ప్రభావం పై రైతులకు అవగాహనకల్పించి పంటను కాపాడుకోవడం పై పలు సూచనలు ఇచ్చారు

ఎయిడ్స్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు, అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - చోడవరం : ప్రపంచ ఎయిడ్స్ డే పురస్కరించుకొని శుక్రవారం మండల న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి అరుణ శ్రీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి, నివారణ జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ ఎల్.వినయ్ కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ సోకే మార్గాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అన్నారు. హెచ్.ఐ.వి. చార్ట్స్ ప్రదర్శించిన పోటీల్లో విజేతలకు సీనియర్ సివిల్ జడ్జి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్మృతి, బిందు, ఐ.ఆర్.సి.టి.సి., టి.బి.సిబ్బంది, విద్యార్థి కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్థాయి సంఘం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జీవీఎంసీ స్థాయి సంఘం సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం పొందు పరిచిన అజెండాలో 25 అంశాలతో పాటు టేబుల్ అజెండాలో 09 అంశాలు పొందుపరచగా మొత్తంగా 34 అంశాలను స్థాయి సంఘ సభ్యులు చర్చించి అన్ని అంశాలను ఆమోదించడమైనదని ఆమె తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.664.3 లక్షల అభివృద్ధి పనులకు, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు కార్యక్రమాలకు అదనపు కార్మికులను తాత్కాలికంగా సేవలు వినియోగించుకొనుటకు, ఇతర కార్యక్రమముల కొరకు సుమారు రూ.97.82 లక్షలు, యు.సి.డి విభాగమునకు సంబందించి ఎకో వైజాగ్ కార్యక్రమముల సామాగ్రి సప్లై కొరకు 3.88 లక్షలు మొదలైన అంశాలతో కలిపి మొత్తం 34 అంశాలను సభ్యులు ఆమోదించడ మైనదన్నారు. ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పి.డి.యు.సి.డి కె.వి.పాపు నాయుడు, కార్యదర్శి పి.నల్లనయ్య, కార్యనిర్వాహక ఇంజనీర్లు శాంతిరాజ్, మత్స్యరాజు, రమణమూర్తి, రత్నాకర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం శుభ్రతతో వ్యాధులు దూరం : కార్పొరేటర్ మొల్లి హేమలత

విశాలాంధ్ర - మధురవాడ : ప్రజలందరూ స్వయం శుభ్రత పాటించాలని, అలా పాటించడం వలన ఎలాంటి అంటువ్యాధులు మన దరికి చేరవని 5వ వార్డు కార్పొరేటర్ మల్లి హేమలత తెలిపారు. శుక్రవారం జీవియంసీ 5వ వార్డు పరిధి శివశక్తినగ్ లో జరిగిన ఫ్రైడే-డ్రైడే కార్యక్రమంలో ఆమే ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా మన ఇంట్లో నీరు ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పూల కుండీల్లో,ఫ్రిడ్జ్ వెనకవైపు , మనం నిత్యం వాడే పాత్రల్లో, నీటి డ్రమ్ముల్లోనూ, వాహనాల టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని,డెంగ్యూ,మలేరియా వ్యాధి లు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఆమె అవగాహన కల్పించారు. అనంతరం ఆమె వార్డులో పర్యటించి పారిశుద్ధ్య సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే సంబంధిత అధికారుల ద్వారా ఆ సమస్యను పరిష్కారానికి సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు, కాలనీ పెద్దలు సరస్వతి, నారాయణరావు, అన్నేపు రమణమూర్తి, జీవీఎంసీ మలేరియా డిపార్ట్మెంట్ మేరీ ,నాయుడు,రాధిక,వాసు శానటరీ ఇన్స్పెక్టర్ సంతోష్, సచివాలయ సిబ్బంది లోకేష్, హెల్త్ సెక్రటరీ లు, ఏఎన్ఎంలు,జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాగృతి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత

ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కార్పొరేటర్ బొండా జగన్

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : సమాజ సేవ చేయడం ఒక మహాభాగ్యమని, 87 వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్ అన్నారు. జాగృతి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వడ్లపూడి నిర్వాసిత కాలనీ లో అంగన్వాడి మరియు సూపర్ కిడ్స్ కేంద్రాలలో ఉన్న అనాథ పిల్లలకు ఉపయోగపడే నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ జాగృతి లాంటి సేవా ట్రస్టులు అనాథలకు మరియు పేదవాళ్లకు సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటున్నాయని అలాంటి సేవా కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేయడం నా అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి ట్రస్ట్ అధినేత రమణయ్య. దళిత సేన మహిళ వాణి. ఈశ్వరరావు. స్కూల్ టీచర్లు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

సేవారధి సంస్థ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు ప్లాస్టిక్ బూట్లు, గ్లౌజ్‌లు పంపిణీ

విశాలాంధ్ర - రాజవొమ్మంగి : రాజవొమ్మంగి గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ట్రేడ్ యూనియన్ భవన నిర్మాణ కార్మికులకు సేవారధి స్వచ్ఛంధ సంస్థ సేవకులు ప్లాస్టిక్ బూట్లు, గ్లౌజ్ లు పంపిణీ చేశారు. గతంలో రాజవొమ్మంగి మండలంలో పలుచోట్ల నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో కరెంట్ షాక్ తగిలి పలువురు కార్మికులు మరణించడం జరిగిందని, అటువంటి పరిస్థితి ఏ కుటుంబానికి, ఏ కార్మికుడుకి రాకూడదని ఆలోచనతో, తన వంతు సహాయం గా, పేద కార్మికులు వీటిని ఉపయోగించుకునే విధంగా కార్మికులకు డొనేట్ చేయడం జరిగిందని చోడి బాబు సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బివిఎస్‌గుప్తా, గాది వీరబాబు యూనియన్ నాయకులు, పలువురు సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

చింతూరు సిఐపై ఎస్పీకి ఫిర్యాదు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు సిఐ 2019 లో మామిళ్లగుడెం గ్రామంలో జరిగిన గిరిజన మైనర్ బాలిక ముచ్చిక స్వప్న హత్య కేసులో నిందితులకు కొమ్ముకాసి సాక్ష్యాలను తారు మారు చేసి కనీసం ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా మాకు అన్యాయం చేశాడని అప్పట్లో హత్యకు గురి అయిన బాలిక తల్లి శ్యామల రాధ ఎస్పికి పిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక సిపియం కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో తెలిపారు.అప్పట్లోనే కేసు విషయమై ఉన్నత అధికారులకు పిర్యాదు చేయటం ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేయడం తో ముద్దటలను జైలుకు పంపి అప్పటి ఎస్ఐను సిఐను సస్పెండ్ చేసినారన్నారని పేర్కొన్నారు.అదే అధికారిని మరలా తిరిగి చింతూరుకి సిఐగా నియమించడం సరికాదని తమకు ఇప్పటివరకు ఈ కేసు విషయమై న్యాయం జరగలేదని ఆసిఐను తిరిగి మరలా చింతూరు కు నియమించడం వల్ల తమకు న్యాయం జరగక పోగా అప్పటి ముద్దాయిలుకు ఆ కేసులో సహకరించిన సిఐ ను తిరిగి నియమించడం వలన నా కుటుంబానికి ప్రాణహాని తో పాటు మా గిరిజన ప్రజలకు న్యాయం కూడా జరగదని అలాంటి వ్యక్తిని చింతూరులో సిఐగా నియమించవద్దని పిర్యాదు చేశారు.

మసీదు నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే అదీప్

విశాలాంధ్ర - పెందుర్తి : పెందుర్తి పరిధిలోని పులగాలిపాలెం సమీపంలోని నల్లక్వారీ కొండమీద మసీదు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ శంఖుస్థాపన చేయనున్నారని ముస్లిం సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం ఆ సంఘం నాయకులు ఎస్కే సాహుల్, షేక్ షఫీ ఉల్లా, షేక్ గంగాధర్, షేక్ మదీనా షేక్ ఆదం షేక్ ఇస్మాయిల్ షేక్ పీర్ షేక్ మహమ్మద్ షేక్ సుభాని షేక్ దర్గా, షేక్ రహ్మాన్, షేక్ రహీం తదితరులు ఎమ్మెల్యే అదీప్ రాజ్‌ను కలిసి మసీదు నిర్మాణం గురించి తెలియచేసారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అదీప్ రాజ్ మసీదు శంఖుస్థాపనకు వస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి పరిధిలోని ముస్లింలందరు తప్పక పాల్గొనాలని ముస్లిం నాయకులు పిలుపునిచ్చారు.

విద్యార్థులు బైజుస్ ట్యాబ్లు వినియోగించాలి

విశాలాంధ్ర - కే కోటపాడు : తొమ్మిదో తరగతి విద్యార్థులు బైజుస్ ట్యాబులు తప్పనిసరిగా వినియోగించుకుని అందులో ఉన్న పాఠ్యాంశాలను అవగాహన చేసుకోవాలని ఆర్జెడి ఎం.జ్యోతి కుమారి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం ఏ కోడూరు జిల్లా పరిషత్ హై స్కూలును ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల వర్క్ పుస్తకాలు నోటు పుస్తకాలు పరిశీలించారు. రక్తహీనత గల విద్యార్థులకు ఐఎఫ్ఎ టాబ్లెట్స్ పంపిణీ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉన్న ఇద్దరు ఎంఈఓలు ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల స్థాయిని పెంచుటకు కృషి చేయాలని ఎంఈఓలను ఆదేశించారు. అనంతరం ఎంఈఓ కార్యాలయంలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్స్ డాక్టర్ ఖాసీం, వేణు తదితరులు ఆర్జేడీను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రూ .45 లక్షల పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92 వ వార్డు బంట కాలనీలో పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ సహకారంతో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు చేతుల మీదుగా సిసి రోడ్లు, కమ్యూనిటీ హాలు, అంగన్వాడి కేంద్రం ప్రహరీ గోడల నిర్మాణ పనులకు సుమారు 45 లక్షల రూపాయల జీవీఎంసీ నిధులతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు జి. అప్పలస్వామి నాయుడు, కంపర సత్తిబాబు, కంచిపాటి జగదీష్ కుమార్, జె శంకర్, షేక్ వల్లి, ఆర్ పి రమణమ్మ, బాబ్జి, అప్పలరాజు, రాజులమ్మ, కొండబాబు, కోటపల్లి గోవిందు, బాలు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవగాహనతో నే ఎయిడ్స్ వ్యాధి నివారణ

విశాలాంధ్ర - అనకాపల్లి : ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతిఒక్కరు అవగాహన అప్రమత్తత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని ఆయన ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాటా్లడుతూ. జిల్లాలో ఎయిడ్స్ తగ్గు ముఖం పడుతూ చాలా తక్కువ స్థాయిలో ఉందన్నారు. అయినప్పటికీ ప్రమాదకరమైన ఈ వ్యాధి వ్యాపించ కుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎయిడ్స్ పోగొట్టేందుకు చికిత్స లేదనీ మందులతో నియంత్రణ, వ్యాధి పురోగతిని ఆప వచ్చని చెప్పారు. ఈ దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బందితోపాటు సచివాలయ సిబ్బంది పనిచేస్తున్నారని చెప్పారు. డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ. వ్యాధి వ్యాప్తికి వివిధ కారణాలు ఉన్నప్పటికీ విచ్చల విడి ప్రవర్తనల ద్వారా మాత్రమే 90% వ్యాధి సోకుతున్నట్లు పరిశోధనలో తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సుబ్బరాజు, అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జ్యోతి డాక్టర్ సి. కిషోర్ కుమార్ డిఎల్ఓ వీకే బాలాజీ ఏటీఆర్ ఎంఓ డాక్టర్ ప్రియదర్శిని ఆర్ ఎం ఓ లక్ష్మీ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థలు ఎస్‌వి డి ఎస్ సమిధ సాథీ ఏఎంసీకే కేర్ వై ఆర్ సి కేర్ సిఎస్సి సంస్థలు లింక్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక : పి.హెచ్.సి నెల్లిపాక, గౌరీదేవి పేట ఆధ్వర్యంలో, డిసెంబర్ 1 ఎయిడ్స్ డే సందర్భంగా శుక్రవారం నెల్లిపాక, సీతా పురం గ్రామంలో డిప్యూటీ డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా.పుల్లయ్య నేతృత్వంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ అవగాహన నినాదాలు ఇస్తూ ప్రధాన రహదారితో పాటు ప్రధాన వీదులగుండా పి హెచ్ సీ సిబ్బంది, ఆశ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారి కూడలివద్ద చేరుకొని మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డా. పుల్లయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన మనందరి భాద్యత అని ఎయిడ్స్ వ్యాధి సోకకుండా నివారణ చర్యలు పాటిస్తే ఎయిడ్స్ ని నిర్మూలించడం సాధ్యమేనని, వ్యాధి గ్రస్తులతో సాధారణంగానే ఉండవొచ్చని, అరక్షిత రక్త మార్పిడి వల్ల కానీ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు వాడిన సిరంజిలు మళ్ళీ వాడడం వల్ల కానీ వారితో అరక్షిత సంభోగం వల్ల మాత్రమే ఎయిడ్స్ వ్యాధి సోకుతుందని గాలి ద్వారగాని, నీటిద్వారాగాని వ్యాధి సంక్రమించదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. హెచ్. సి నెల్లిపాక వైద్యాధికారులు డా. ప్రత్యూష్, డా. విష్ణుప్రియ, గౌరీ దేవీ పేట వైద్యులు డా. దేవీ నాగ్, శ్రీదేవి. వాణి, లక్ష్మివైద్య సిబ్బంది సూపర్వైజర్ సీతమ్మ, పి.హెచ్.సి నెల్లిపాక సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లి : ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు అంటించుకునే వ్యాధని, ఆ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆర్వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి కె సౌమ్య అన్నారు. ఐ సి టి సి కౌన్సిలర్ కేఎన్ సిహెచ్ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రి నుంచి హనుమాన్ కూడలి వరకు, అదే విధంగా హనుమాన్ కూడలి నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు ఎయిడ్స్ నివారణ కార్యక్రమంపై ర్యాలీ చేశారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో మెలగాలని, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధిని, ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని, ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎక్కువగా లైంగిక సంపర్కం వలన సోకుతుందని, తగు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధికి దూరంగా ఉండవచ్చున్నారు. స్త్రీలు గర్భంధాల్సిన వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి ఎయిడ్స్ పరీక్షలు నిర్వహించుకోవాలని, ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యక్తులను అంటరాని వారిగా చూడరాదని, జనసంచారంలో ఉండ వచ్చని, కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత వ్యాధి సోకిన వ్యక్తి పై కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ వి నగర్ వైద్యాధికారి రాజా రవీంద్రనాథ్ చౌదరి, క్షయ వ్యాధి సూపర్వైజర్ ప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్స్ అనిల్ బాబు, నెల్లి గోవింద్, సోమేశ్, ఎంపీహెచ్ఈవో జాన్సన్, హెచ్ వి, సచివాలయం హెల్త్ సెక్రటరీ (ఏఎన్ఎం) లు కే విజయలక్ష్మి, డివి రమణమ్మ, వరలక్ష్మి, ఎం.ఎల్.హెచ్.పి లు లక్ష్మి, దీప్తి, శ్రీవాణి, హెల్త్ అసిస్టెంట్స్ సత్య రావు, లక్ష్మణరావు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రతి ఒక్కరూ అవగాహనతో ఎయిడ్స్ వ్యాధి నివారించు కోవచ్చునని స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డి శ్రీలక్ష్మి తెలిపారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ నుద్దెశించి మాట్లాడారు. విచ్చలవిడి శృంగారం, మొబైల్ ఫోన్లలో అశ్లీల వెబ్సైట్లు వలన యువత పెడతోవ పడుతున్నారని అన్నారు. ఎయిడ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం కే కోటపాడు పురవీధులలో ఆరోగ్య సిబ్బంది పాఠశాల విద్యార్థులు ర్యాలీగా వెళ్లి మూడు రోడ్ల జంక్షన్లో మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, సునీల్, రెడ్డి రమ, జీవి వైదేహి నందకిషోర్, కే ప్రశాంత్, సురేంద్రనాథ్ , ఐసిటిసి కౌన్సిలర్ కే దేముడు బాబు, లేబ్ టెక్నీషియన్ వి.గంగు నాయుడు తదితరులు పాల్గొన్నారు.